రాజబాబును పరామర్శించిన పితాని

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అనారోగ్యంతో హైదరబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి నాయకుడు గోలకోటి రాజబాబును వైసిపి రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణ సోమవారం పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులను కలిసి వైద్య చికిత్స జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రాజబాబును పరామర్శిస్తున్న పితాని

కట్టె కాలేందుకూ వివక్షే...

- దళితుల శ్మశానాల్లో సదుపాయాలు కరువు
- రహదారులు సైతం లేని వైనం
- ఏడు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి

ప్రజాశక్తి - రామచంద్రపురం

దళితుల ఉన్నతే తమ లక్ష్యమని నేతలు నిత్యం వల్లెవేయడం పరిపాటి. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా దళితుల బతుకులు మాత్రం మారడం లేదు. దళితుల కోసం అంత చేశాం..ఇంత చేశామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలకు వారికి కనీస అవసరాలు సమకూర్చేందుకు చొరవ చూపడం లేదు. 75 ఏళ్ల భారత స్వాతంత్య్ర దేశంలో నేటికీ దళితుల ఆఖరి మజిలీకీ అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి. కట్టె కాలేందుకూ వివక్షను ఎదుర్కొంటున్నారు.

రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు 80 వరకు దళితుల శ్మశాన వాటికలు ఉన్నాయి. వాటికి నేటికీ రోడ్డు సదుపాయం లేదు. దీంతో ఎవరైనా మరణిస్తే పొలం గట్ల మీద, పంట చేలలోను మట్టిలోనూ నడుచుకుంటూ వెళ్లి దహన సంస్కారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. మృతి చెందిన వ్యక్తికి దహన సంస్కారాలు చేయాలంటే దళితులు ఎన్నో వ్యయ, ప్రయాసలకు గురౌతున్నారు. నేటికీ అనేక శ్మశాన వాటికలకు కనీసం రోడ్డు సదుపాయం లేదు. వర్షాకాలం అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. శ్మశాన వాటికలో దహనసంస్కారం చేయాలంటే నానా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది.

రామచంద్రపురం మండలంలో 50 వరకు శ్మశాన వాటికలు ఉండగా కె.గంగవరం మండలంలో 30, కాజులూరు మండలంలో 25 వరకు ఉన్నాయి. నేటికీ వీటికి రోడ్డు మార్గాలు ఏర్పాటు చేసిన పరిస్థితి లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భీమక్రోసు పాలెంలో మృతదేహాన్ని ఖననం చేసేందుకు చేలలో నుంచి తీసుకెళ్తున్న దళితులు

ఇదే సమయంలో ఉన్నత వర్గాల శ్మశాన వాటికల్లో సకల సదుపాయాలు కల్పించేందుకు పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. మండలంలోని వెంకటాయపాలెంలోనే పరిస్థితి పరిశీలిస్తే ఉన్నత వర్గాల శ్మశాన వాటికకు అన్ని హంగులు ఉన్నాయి. దాని ఎదురుగా ఉన్న దళితుల శ్మశాన వాటిక కనీసం కూర్చునేందుకు కానీ, వర్షం వస్తే నిలిచేందుకు అవకాశం లేదు.

హామీలకే పరిమితం

దళితుల శ్మశాన వాటికలను ఆధునీకరిస్తామని ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు హామీలను గుప్పిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక అవే రాజకీయ పార్టీల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు అవి హామీలు మాత్రమే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాలకపక్షాలు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చకపోవడంతో దళితుల శ్మశాన వాటికల్లో ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయి. ఇప్పటికైనా దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేసి శ్మశాన వాటికలకు కనీస సదుపాయాలు కల్పించాలని దళితులు కోరుతున్నారు. సబ్‌ప్లాన్ నిధులతో దళితుల శ్మశానాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. కాని ఈ నిధులను పక్కదారి పట్టించడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తాండవిస్తున్నాయి.

వెంకటాయ పాలెంలో ఉన్నతవర్గాలకు చెందిన వారి శ్మశానం

వెంకటాయ పాలెంలో దళితుల శ్మశానం పరిస్థితి

సదుపాయాలు కల్పించాలి

దళితుల శ్మశాన వాటికల్లో కనీస సదుపాయాలు లేవు. శ్మశాన వాటికలో సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు. దళితుల శ్మశాన వాటికల పట్ల పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో శ్మశాన వాటికలకు వెళ్లాలంటే మార్గం లేక అనేక ఇబ్బందులు పడుతున్నాము. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శ్మశాన వాటికల్లో కనీస సదుపాయాలు కల్పించాలి.

-రేవు నాగేశ్వరరావు, దళిత నాయకుడు

పిజిఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అర్జీలకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో నమోదయ్యే అర్జీలు పెండింగ్‌లో లేకుండా సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు ప్రతి రోజూ పిజిఆర్ఎస్ పోర్టల్ లాగిన్ అయి వారి శాఖకు సంబంధించిన వినతులను పరిశీలించాలన్నారు. అలాగే రీ ఓపెన్ కేసులను పూర్తిగా విచారించి మునిగింజాలని తెలిపారు. అర్జీల ను అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు, అర్జీదారులతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని, సవివరమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని, గడువు లోపలే వినతులకు పారదర్శక, నాణ్యమైన సమాధానాలు పంపాలని ఆయన ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో ప్రజలు ఇచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి 167 అర్జీలు అందాయన్నారు. శాఖ వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొత్త మాధవి, డ్వామా పిడి ఎస్.మధుసూదన్, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, ఎపిడిసి పి.కృష్ణమూర్తి, డిఎస్ఒ ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని ముక్తేశ్వరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. పిఎం శ్రీ నిధులతో నిర్మించిన వివిధ కోర్టుల తోపాటు, ఆధునీకరించిన గ్రంథాలయాన్ని, కిచెన్ గార్డెన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ఆటో మెటిక్ ల్యాబ్, ఎలక్ట్రానిక్స్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక ఆధునిక విద్యా సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యా అభివృద్ధికి కృషి చేస్తుందని, ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టిం దన్నారు. గ్రామ సర్పంచ్ కూడుపూడి సంతవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విద్యాపతి, అంబాజీపేట ఎఎంసి చైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, కూటమి నాయకులు మద్దా చంటిబాబు, మద్దాల సుబ్బారావు, సర్పంచులు కాకర శ్రీనివాస్, వార జయసావిత్రి, సలాది బుచ్చిరాజు, ఎంఇఒ మెల్లం శ్రీనివాస్, వైస్ ఎంపిపి అడపా నాగభూషణంపాల్గొన్నారు.

క్రీడా కోర్టును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

వృత్తిదారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పి.గన్నవరం

వృత్తి ఆధారిత వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఎంఎల్ఎ కార్యాలయంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ నిర్ణయాలకు కృతజ్ఞతగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఎం మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు కూటమి నేతలతో కలిసి ఎంఎల్ఎ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్ షాపులలో కల్లుగీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయింపు, న్యాయ బ్రాహ్మణుల హెయిర్ సెలూన్‌లకు, చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, చేనేత వస్త్రాలపై ఐదు శాతం జిఎస్‌టి రాయితీ, చేనేత భరోసాలో రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు, ఎంపిపి జి.నాగలక్ష్మి, నగరం, అంబాజీపేట ఎఎంసి చైర్మన్‌లు పెనుమాల లక్ష్మి, చిట్టూరి శ్రీనివాస్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గిడ్డి

ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామ పిహెచ్‌సిని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి డాక్టర్ ఎన్.మల్లేశ్వరి, సిడిపి, ఐడిఎస్‌పి ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ హరివెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో నార్మల్ డెలివరీలు జరిగేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు అవసరమని అన్నారు. మంగళవారం జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో 1 నుంచి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ అల్బెండజోల్ 400 మాత్రలు నమిలి మింగేటట్లు చూడాలన్నారు. జిల్లాలో 1726 అంగన్‌వాడీ సెంటర్లలో, 1582 ప్రభుత్వ, 480 ప్రైవేట్ స్కూళ్లలో, 53 టెక్నికల్ నాన్ టెక్నికల్ కళాశాలలో మొత్తం 3,14,930 పిల్లలకు మాత్రలు మింగించాలని తెలిపారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల సందర్శించారు. మధ్యాహ్నం భోజనం, వంటశాలను పరిశీలించారు. పిల్లలకు రక్తహీనతను నివారించుటకు అల్బెండజోల్ మాత్రలు ఆవశ్యకత గురించి వివరించారు. మండాలమ్మ పేటలో స్కూలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ పర్యటనలో ద్రాక్షారామ పిహెచ్‌సి డాక్టర్ రత్నసుధ, డివిజన్ సూపర్‌వైజర్ జి.కమల్‌శేషు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మాజీ సర్పంచ్‌కు మాజీ ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - మామిడికుదురు

పితృవియోగంతో బాధపడుతున్న అప్పనపల్లి మాజీ సర్పంచ్ పిచ్చిక శివనాగసత్యనారాయణను మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరిదేవి సోమవారం పరామర్శించారు. శివనాగ సత్యనారాయణ తండ్రి పోలేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్, నాయకులు తోరం భాస్కర్, నక్కా బాలకృష్ణ, బొంతు సందు, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ఎ రాజేశ్వరిదేవి

క్యాన్సర్ రోగికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అంబాజీపేట

మండలంలోని చిరతపూడి గ్రామ పరిధిలోని చినపాలెంకు చెందిన క్యాన్సర్ బాధితుడు పితాని రమేష్‌కు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధితుడు ఇబ్బందులను ఎస్ఎఫ్ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేలను ఎస్ఎఫ్ సభ్యులకు అందజేశారు. సోమవారం ఎస్ఎఫ్ సభ్యులు సేకరించిన రూ.10వేలు కలిపి మొత్తం రూ.30 వేలను బాధితునికి అందజేశారు. మంత్రి సుభాష్‌కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ సభ్యులు దొంగ శ్రీను, సంసాని బాలాజీ, చిట్టూరి శ్రీనివాస్, గుత్తుల రాము, మొల్లేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ఎస్ఎఫ్ సభ్యులు

పిహెచ్‌సి సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పిహెచ్‌సిలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు పిహెచ్‌సి వైద్యాధికారి ఎల్.నాగార్జునను కోరారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఈ మేరకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సిబ్బంది కొరతతో సాయంత్రం 5 గంటలు దాటితే వైద్యం అందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాత్రిపూట అత్యవసర వైద్యం అవసరమైతే ఆసుపత్రిలో వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిహెచ్‌సి పరిధిలోని చినగాడవిల్లి, పెదగాడవిల్లి, వానపల్లి పాలెం, సన్నవిల్లి, గొల్లవిల్లి, మునిపల్లి, పేరాయి చెరువు తదితర గ్రామాలకు ఈ ఆసుపత్రి ఒక్కటే ఆధారమని అన్నారు. కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిబ్బంది కొరత, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆకుల సూర్యనారాయణమూర్తి, చిక్కం సూర్యమోహన్, చిక్కం వరప్రసాద్, సుందరనీడి సతీష్, చిక్కం రాము, మోకా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

సిసి రోడ్ల పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల మధ్య నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను ఎంపిడిఒ ఎ.రాజు, పంచాయతీరాజ్ ఎఇ డి.వీరభద్రరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం నిధులు రూ.17 లక్షలతో రెవెన్యూ ప్రాంగణం నుంచి మూడు విభాగాలుగా రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నాణ్యతా ప్రమాణాలతో రోడ్లను నిర్మించాలని గుత్తేదారులను ఆయన ఆదేశించారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఎఒ మెహర్‌ప్రకాష్, మోదుకూరు సొసైటీ ఛైర్మన్ ఈదల వీర్రాజుచౌదరి, కూటమి పార్టీల నాయకులు రామానుజుల శేషగిరిరావు, ఎరుబండి ధర్మరాజు, నాగిరెడ్డి స్వామి, కార్యదర్శులు మోక్షంజలి, సాయి ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ధర్మాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులతో హెచ్‌ఎం కనకదుర్గ

క్రీడల్లో గొల్లవిల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు సోమవారం జరిగాయి. గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వాలీబాల్ బాలికల జట్టుకు ఆరుగురు, వెయిట్ లిఫ్టింగ్‌కి ఒకరు, హాకీకి బాలురు 11 మంది, బాలికలు 16 మంది ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం జి.కనకదుర్గ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎస్ఎంసి ఛైర్మన్ వాలా సత్యనారాయణ, పీడీ గొలకోటి ఫణీంద్రకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని అంగర ఎస్ఐ హరీష్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నల్లూరులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్పరిణామాలు, వాటి నుంచి నివారణ అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళా భద్రత, తదితర వాటిపై వివరించారు. మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని, జీవితాలను చీకటిమయం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ హరీష్‌కుమార్

ఫార్మటివ్-1 పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం, మామిడికుదురు

కపిలేశ్వరపురం మండలంలోని 51 పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు నిర్వహిస్తున్న ఫార్మటివ్-1 పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. తొలిసారిగా సమగ్ర శిక్ష ప్రవేశపెట్టిన బుక్‌లెట్ విధానంలో ఈ పరీక్షల జరుగుతున్నట్లు ఎంఇఒ -2 ఖండవిల్లి విజయకుమార్ తెలిపారు. మాచర జడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయిన ఈ పరీక్షలను ఆయన పరిశీలించారు. అలాగే మామిడికుదురు జడ్‌పి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఫార్మటివ్-1 పరీక్షలను మలికిపురం ఎంఇఒ వైవి.సత్యనారాయణతో కలిసి సిఎంఒ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. అనంతరం మిడ్డే మీల్స్ పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

కార్టూ'నిజం'

సాగుకు విద్యుత్ గండం

త్రీసభ్య కమిటీల నియామకం

ప్రజాశక్తి - యంత్రాంగం

అంబాజీపేట మండలంలో ఐదు సొసైటీలకు త్రీ సభ్య కమిటీలను ప్రభుత్వం నియమించింది. అంబాజీపేట సొసైటీ ఛైర్మన్‌గా జనసేనకి చెందిన అరిగెల సూర్య నారాయణమూర్తి, సభ్యులుగా ఉందుర్తి సత్యనారాయణ, పితాని వేమవెంకట సత్యప్రసాద్, చిరతపూడి సొసైటీ ఛైర్మన్‌గా టిడిపికి చెందిన రంపం సత్యనారాయణ, సభ్యులుగా కొత్తలంక సుబ్బారావు, బండారు కామరాజు, గంగలకుర్రు అగ్రహారం సొసైటీ ఛైర్మన్‌గా జనసేనకు చెందిన అల్లాడ సూర్యనారాయణమూర్తి, సభ్యులుగా నెల్లి వరలక్ష్మి, కాగితపల్లి పద్మావతి, ఇరుసుమండ సొసైటీ ఛైర్మన్‌గా టిడిపికి చెందిన సుంకర గణపతిరావు, సభ్యులుగా దంతులూరి సూర్య నారాయణరాజు, నూకపెయ్యి సూర్య చంద్ర రావు, పుల్లేటికుర్రు సొసైటీ ఛైర్మన్‌గా టిడిపికి చెందిన దొమ్మేటి సురేష్ కుమార్, సభ్యులుగా పిచ్చెట్టి శివసత్యహరిబాబు, గోలకోటి సత్య నరేష్ నియమితులయ్యారు. **పి.గన్నవరం** మండలంలో ఐదు సొసైటీలకు త్రీసభ్య కమిటీలు నియామకం అయ్యాయి. పి.గన్న వరం సొసైటీ ఛైర్మన్‌గా జనసేన పార్టీకి చెంది న సాధనాల వెంకటసత్యనారాయణ, సభ్యులుగా రొక్కాల రవికుమార్, కుడిపూడి నారా యణమూర్తి, ఉడిమూడి సొసైటీ ఛైర్మన్‌గా జనసేనకు చెందిన పెన్నమరెడ్డి వెంటకరత్నం నాయుడు, సభ్యులుగా దొడ్డిపట్ల సాంబసదా శివమూర్తి, సుంకర వీరవెంకట సత్యనారా యణమూర్తి, ముంగండ సొసైటీ ఛైర్మన్‌గా టిడిపికి చెందిన మట్టపర్తి వెంకటేశ్వ రరావు, సభ్యులుగా యెల్లమెల్లి లీలావతి, నూలు రమేష్, నరేంద్రపురం సొసైటీ ఛైర్మన్‌గా జనసేనకు చెందిన తోలేటి నారాయ ణమూర్తి, సభ్యులుగా అరిగెల నాగభూషణం, గిడ్ల రవిరాజు, కె.ఏనుగుపల్లి సొసైటీ ఛైర్మన్‌గా టిడిపికి చెందిన బొరుసు సత్యనారాయణ, సభ్యులుగా మట్టపర్తి మణికంఠ, సాపే సత్య నారాయణ నియమి తులయ్యారు. **మామిడి కుదురు** మండలంలోని అప్పనపల్లి సొసైటీ ఛైర్మన్‌గా కామి శెట్టి వెంకట్రావు, సభ్యులుగా పాటి గోవింద రావు, తులా ఆదినారా యణ, వంత్యాల పాలెం సొసైటీ ఛైర్మన్‌గా సాగి వెంకట నరసింహారాజు, సభ్య లుగా నంద్యాల వెంకట తాతయ్యనాయుడు, కొల్లు సీతారాములు

సూర్యనారాయణ మూర్తి, అంబాజీపేట, పిఎసిఎస్

ఆర్.సత్యనారాయణ చిరతపూడి పిఎసిఎస్

ఎ.సూర్యనారాయణ మూర్తి, జి.అగ్రహారం పిఎసిఎస్

సుంకర గణపతిరావు ఇరుసుమండ పిఎసిఎస్

దొమ్మేటి సురేష్‌కుమార్ పుల్లేటికుర్రు పిఎసిఎస్



ఎస్. వెంకటసత్యనారాయణ పి.గన్నవరం పిఎసిఎస్



పెన్నమరెడ్డి వెంకటరత్నం ఉడిమూడి పిఎసిఎస్



మట్టపర్తి వెంకటేశ్వరరావు ముంగండ పిఎసిఎస్

తోలేటి నారాయణమూర్తి నరేంద్రపురం పిఎసిఎస్

బొరుసు సత్యనారాయణ కె.ఏనుగుపల్లి పిఎసిఎస్



కామిశెట్టి వెంకట్రావు అప్పనపల్లి పిఎసిఎస్

ప్రజాశక్తి
www.prajasakti.com

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం హర్‌ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహించారు. భారీ జాతీయ పతాకాలు చేతబూని తిరంగా ర్యాలీలు కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

అమలాపురం భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగుర వేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీని మున్సిపల్ కార్యాలయం నుంచి గడియారపు స్తంభం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హర్‌ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి పౌరుడిలో దేశ పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి భావనలను పెంపొందించాలన్నారు. ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, డిఇ సత్యనారాయణ, తహశీల్దార్ అశోక్‌ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. **ఆలమూరు** స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకూ హర్‌ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. 50 మీటర్ల జాతీయ జెండాతో ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దార్ కె.జె.ప్రకాష్‌బాబు, కూటమి నాయకులు ఈదర నల్లబాబు, సూరపరెడ్డి సత్య, అయినవిల్లి సత్తిబాబు, ఇ గౌడ్, రామానుజుల శేషగిరిరావు, కేతా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ దేవరకొండ అఖిల, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యం, పలువురు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకటరామన్, తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. **కపిలేశ్వరపురం** స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ సాకా శ్రీనివాస్, జెడ్‌పిటిసి కుంచే సతీష్‌బాబు, పువ్వల చిట్టిబాబు, నెక్కంటి శ్రీరామ్‌జీ, పిఆర్‌సి మోహన్, ఎంఇఒ కె.తాతారావు, గ్రామ కార్యదర్శి శివ చక్రవర్తి, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని తహశీల్దార్ సుభాష్, ఎంపిడిఒ వెంకటాచార్య ప్రారంభించారు. నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ఛైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ లక్ష్మీకల్యాణి, రెవెన్యూ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** స్థానికంగా ఎంపిడిఒ భూపతిరాజు తులసికృష్ణ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పిఆర్‌సి.రాజ్‌కుమార్, డిటి డి.లలిత, ఎపిఒ ఎం.వీరబాబు, విఆర్‌ఒలు సిబ్బంది పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో మానవహారం నిర్వహిస్తున్న సిబ్బంది

రామచంద్రపురంలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ

ఆలమూరులో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, అధికారులు

నేరాలు ఘోరాలు

అధికారులు సీజ్ చేసిన లారీ

25 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజానగరం

అక్రమంగా తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్, పౌర సంబంధాలు, రవాణా శాఖ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. జాతీయ రహదారి పాలచర్ల సమీపంలో చెరుకూరి క్రషర్ వద్ద బియ్యాన్ని తరలిస్తున్న లారీని సోమవారం పట్టుకున్నారు. నల్లజర్ల నుంచి కాకినాడ పోర్ట్‌కు తరలిస్తున్నట్టు గుర్తించారు. గత నెలలో 6ఎ కేసు నమోదు చేయగా బియ్యాన్ని గ్రామానికి తీసుకెళ్తున్నట్టు యజమాని చెప్పాడని అధికారులు తెలిపారు. దీనిని కాకినాడ కలెక్టర్ ధ్రువీకరించాల్సి ఉందన్నారు. రికార్డులు పరిశీలించిన అనంతరం ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం లారీని సీజ్ చేశామని, డ్రైవర్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని చెప్పారు. బియ్యం విలువ రూ.11.50 లక్షలు, లారీ విలువ రూ.10లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ తహశీల్దార్ పవన్ కుమార్, సహాయ పౌరసరఫరాల అధికారి నాగాంజనేయులు, మండల పౌర సరఫరాల అధికారి గులుగూరి బాపిరాజు, ఆర్‌టిఒ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గర్భిణి మృతి

ప్రజాశక్తి-కడియం

కడియంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. మండలంలోని బుర్రిలంక గ్రామం వైపు నుంచి కడియం మీదుగా వేమగిరి వెళుతున్న టిప్పర్ కడియం దేవి సెంటర్ వద్ద రోడ్డుపై నడుస్తున్న మహిళను ఢీకొట్టింది. ప్రమాదంలో రాజానగరం మండలం కొత్త తుంగపాడు గ్రామానికి చెందిన గర్భిణీ చిక్కిరెడ్డి సరోజిని(28) తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానికులు ఆమెను కడియం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయింది. సరోజినీ తన చెల్లెలు సత్యతో కలిసి బ్యాంకులో ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించుకుని తిరిగి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సత్యకు ఎటువంటి గాయాలు కాలేదు. ప్రమాదంపై కడియం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3 టన్నుల సల్ఫేట్ ఎరువుల సీజ్

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో ఎడిఎ ఎన్.దైవ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఎరువులు, పురుగు మందుల దుకాణాలను వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు సందర్భంగా ఒక షాపులో లైసెన్స్ గడువు ముగిసినా అక్రమంగా నిల్వ ఉన్న మూడు టన్నుల అమ్మోనియం సల్ఫేట్ ఎరువుని సీజ్ చేసినట్లు దైవకుమార్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కె.సంజయ్ కుమార్, ఎఇఒ ఎన్‌విపి.ప్రసాద్, టెక్నికల్ ఎఒ శ్రీనివాసరావు, విఆర్‌ఒలు లోవలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీలు

చోరీ కేసులో నలుగురు అరెస్టు
2 లారీలు, సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-పిఠాపురం

రెండు లోడ్ లారీలను అపహరించిన కేసుల్లో నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.56,49,926 సొత్తు, రెండు లారీలు స్వాధీనం చేసుకున్నట్లు పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 5న రూ.26,83,026 విలువైన ఫ్రీడం సన్ ఫ్లవర్ ఆయిల్ లోడ్ లారీని స్థానిక కుంతీ మాధవ స్వామి గుడి ముందు ఉంచి ఇంటికి వెళ్లి ఉదయం వచ్చి చూసుకోగా... లారీని అపహరించినట్టు కాకినాడ డైరీ ఫారం సెంటర్‌కు చెందిన దగ్గు అప్పారావు ఫిర్యాదు చేశారు. డ్రైవర్స్ కాలనీలో నూకల లోడ్‌తో ఉన్న లారీని అపహరించినట్టు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్‌పి పర్యవేక్షణలో 5 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నిందితులను గుర్తించారు. చేబ్రోలులో బెల్లంకొండ రవితేజ, నాగిరెడ్డి నాగ సతీష్, గంజి సురేష్, నందిపాటి సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి లారీలను, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్‌లు మణికుమార్, జాన్ బాషా, రామకృష్ణ, వెంకటేష్, క్రైం పోలీసులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

ప్రజాశక్తి - రాజానగరం

జాతీయ రహదారి దివాన్ చెరువు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందింది. గండేపల్లి మండలం కె.గోపాలపురానికి చెందిన జనపరెడ్డి సత్యనారాయణ భార్య రాఘవ (55)తో కలిసి బైకుపై రాజమహేంద్రవరం మార్కెట్‌కు సోమవారం బయలుదేరారు. వారు జాతీయ రహదారిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్దకు చేరుకునే సరికి వెనుక నుంచి మరో బైకు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో రాఘవ తలకు బలమైన గాయమైంది. ఆమెను వెంటనే 108లో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

పొక్లెయినర్లు, లారీలు సీజ్

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం మండలం పాతతుంగపాడు గ్రామంలో సర్వే నంబర్లు 733, 727లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న రెండు పొక్లెయినర్లు, రెండు లారీలను సీజ్ చేశామని గనులు, భూగర్భ శాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రెవెన్యూ అధికారులు అప్పగించామన్నారు. అక్రమ తవ్వకాలు జరగకుండా ఈ ప్రాంతాల్లో కొలతలు వేసి పటిష్టతా చర్యలు తీసుకున్నామన్నారు.

హెచ్ఐవి నివారణపై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి - అమలాపురం

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి, నివారణపై అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాలు, గ్రామాల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి నివారణ, సమాజంలో నెలకొన్న అపోహలు తొలగించేందుకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారికి మందులు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తారని తెలిపారు. యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కలిగించేందుకు జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలల్లో రెడ్ రిబ్బన్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ దుర్గారావుదొర, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ సిహెచ్‌వి.భరతలక్ష్మి, ఎఆర్‌టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ, డేటా మేనేజర్ సునీత, జి.శ్రీనివాస్, దిశ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అధికారుల చొరవతో ఒక్కటైన తల్లి, కుమారుడు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కుటుంబ కలహాలతో తల్లీ కొడుకులు విడిపోయారు. '25 ఏళ్ల తరువాత ఇక నేను చనిపోతాను. చివరిసారిగా తన కుమారుడును చూడాలని ఉంది' అని ఓ వృద్ధురాలు కలెక్టర్‌ను కలిసి కోరుకుంది. కలెక్టర్ ఆదేశాలతో కదిలిన పామర్రు పోలీసులు ఆమె కుమారుడి ఆచూకీ తెలుసుకుని వారిద్దరూ కలుసుకునేలా కృషి చేశారు. పామర్రు గ్రామానికి చెందిన శీలం పద్మిని 80 ఏళ్ల వద్ధురాలు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబంలో వచ్చిన కలహాలు కారణంగా 25 ఏళ్ల క్రితం వారు విడిపోయారు. ప్రస్తుతం ఆ వృద్ధురాలు 2వ కుమార్తె వసంత వద్ద జీవిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆమె తన కుమారుడిని చూడాలని ఉందని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది. కలెక్టర్ ఆదేశాలతో పామర్రు పోలీసులు ఆమె కుమారుడు శ్రీరాములు వైజాగ్‌లో స్థిరపడి, కువైట్‌లో ఉద్యోగానికి వెళ్లినట్టు గుర్తించారు. తల్లి కోరికను కొడుక్కి వివరించి కువైట్ నుంచి శ్రీరాములును రప్పించి, వేమగిరిలో ఉన్న తల్లి వద్దకు తీసుకెళ్లారు. ఇరువురు 25 ఏళ్ల తరువాత కలుసుకుని బోరున విలపించారు. ఈ సందర్భంగా వారు కె.గంగవరం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిని ఓదార్చుతున్న కొడుకు

మృతవీరులకు మాలమహానాడు నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక గడియార స్తంభం సెంటర్లో మాల మహానాడు జెఎసి జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన మాల మృతవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ 1997 ఆగస్టు 11న మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి.రావు నాయకత్వంలో చేపట్టిన చలో హైదరాబాద్‌కు దాదాపు 5 లక్షల మాలలు ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు. నాటి కార్యక్రమాన్ని అణిచివేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మాలలపై జరిపిన ధమనకాండలో పానంగి శేషయ్య, గోపతోటి నారాయణ, మెండి సత్యరామ్ అమరులయ్యారని అన్నారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు జెఎసి నాయకులు పెయ్యల శ్రీనివాసరావు, పెనుమాల చిట్టిబాబు, గిడ్ల వెంకటేశ్వరరావు, సాపే బాలరవి, పడమట రాంప్రసాద్, మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ, కాశి వెంకట్రావు, రొక్కాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

విధి నిర్వహణలో సచివాలయ ఉద్యోగులు అందించిన సేవలు అభినందనీయమని సర్పంచ్ పరమట శ్యామ్‌కుమార్ అన్నారు. సోమవారం సమనస గ్రామపంచాయతీ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరేళ్ల కాలంలో ఉద్యోగుల అందించిన సేవలను గుర్తు చేశారు. అనంతరం వారిని సర్పంచ్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడింపల్లి ఉదయబాబు, పాలకవర్గ సభ్యులు సత్తిరాజు, కార్యదర్శి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర జడ్‌పి ఉన్నత పాఠశాలలో 10వతరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఉత్తమ విద్యార్థులకు విద్యాప్రదాత రూ.30వేలు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సోమవారం అంగర మాజీ సర్పంచ్ సంకా బత్తుల స్వామికాపు, ఇతర పెద్దలు ఉత్తమ విద్యార్థుల గృహాలకు వెళ్లి ఈ ప్రోత్సాహక నగదు బహుమతులను అందించారు. ప్రథమ శ్రేణిలో నిలిచిన పేపకాయల ప్రసన్న, ద్వితీయ శ్రేణిలో నిలిచిన అరవపల్లి ఈశ్వరి, తృతీయ శ్రేణిలో నిలిచిన కర్రి జాహ్నవిలకు ఒక్కొక్కరికీ రూ.10,116 చొప్పున అందజేశారు. ఈ సందర్భం గా దాత మాట్లాడుతూ విద్యలో ఇలాగే ప్రతిభ కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, శరత్, వీరబాబు పాల్గొన్నారు.

కొబ్బరి చెట్ల వేలానికి ఆటంకంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గ్రామ అభివృద్ధి కోసం అప్పర్ కౌశిక కాలువను అనుకొని వేసిన కొబ్బరి చెట్లను వేలం వేయకుండా ఆటంకం కల్పిస్తున్నారంటూ గున్నేపల్లి అగ్రహారం సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు, పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మైనర్ పంచాయతీగా ఉన్న తమ గ్రామ అభివృద్ధికి అవసరమైన ఆదాయం కోసం కొబ్బరి చెట్లను పంచాయతీ వేసిందని తెలిపారు. ఆ చెట్లను వేలం వేయకుండా కొందరు ఆటంకం కల్గిస్తున్నారని అన్నారు. పంచాయితీ స్వాధీనంలో ఉన్న భూమిని వాడుకొనుటకు ఆటంకం కలగకుండా ఆర్‌డిఒ, గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

గంజాయితో నలుగురు యువకుల అరెస్టు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలోని చెయ్యేరు గ్రామ శివారున గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈగల్ టీం ఇచ్చిన సమాచారంతో దాడి చేసి గంజాయిని సేవిస్తున్న వాసంశెట్టి సోమేశ్వరసాయి పవన్, పలివెల కార్తీక్, ముసలి తేజస్వరూప్, మోకా సంతోష్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఐ.అవినాష్ తెలిపారు. వారి నుంచి 400 గ్రాముల గంజాయి, 3 సెల్ ఫోన్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

వృద్ధురాలి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈ నెల రెండున అదృశ్యమైన మామిడికుదరుకు చెందిన అడ్డాల సూర్యావతి(63) సోమవారం గోగనమఠంలో ఆమె మృతదేహం లభించిందనినగరం ఎస్ఐ చైతన్యకుమార్ తెలిపారు. సూర్యావతి కనిపించడం లేదంటూ ఆమె మనవడు చేపూరి దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు.

ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల పాలకమండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ డిసి, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి 20 రోజులలోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు తమ కార్యాలయ సంప్రదించాలని ఆయన సూచించారు.

జాబ్ మేళాలో 28 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

స్థానిక వెంకటేశ్వర డిగ్రీ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన జాబ్ మేళాలో 28 మందికి ఉద్యోగాలు లభించినట్లు కళాశాల కరెస్పాండెంట్ కెవిఆర్.నరసింహారావు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఎంఎస్ఎన్ లేబరేటరీస్, రిలయన్స్ సంయుక్తంగా ఈ జాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నల్లా పవన్‌కుమార్, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఎఒ కరాటం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురాన్ని కాకినాడలో కలపాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, పివైఎల్ నాయకులు వి.భీమశంకరం మాట్లాడారు. ప్రస్తుతం రామచంద్రపురం నియోజకవర్గం అమలాపురానికి సుమారు 75 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. గోదావరి నది వరదలు, తుపానులు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో రవాణా సౌకర్యాలు దెబ్బతినడం వల్ల జిల్లా కేంద్రానికి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. కాకినాడకు రామచంద్రపురం కేవలం 30 కిలోమీటర్లు మాత్రమే ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు రవాణా, పరిపాలనా సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉండేలా రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని కోరారు.

నేడు సామాజిక తనిఖీ సభ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఉపాధి హామీ చట్టం 18వ విడత సామాజిక తనిఖీ ఫలితాలను చర్చించేందుకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సభను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలలో గత ఏడాది ఏప్రియల్ నుంచి ఈ ఏడాది మార్చి నెల వరకూ ఉపాధి హామీ పనులతోపాటు, ఈ ఏడాది జూలై 25వ తేదీ నుంచి ఈ నెల 8వ తేదీ వరకూ 18వ విడత సామాజిక తనిఖీ చేపట్టామని అన్నారు. కావున మండలంలోని అందరూ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధి కూలీలు, సంబంధించిన వారందరూ హాజరవ్వాలని ఆయన కోరారు.

దంత వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెదపళ్లలో ఏర్పాటు చేసిన నారాయణ దంత వైద్య శాలను మాజీ ఎంఎల్‌ఎ బిక్కిన కృష్ణార్జున చౌదరి సోమ వారం ప్రారంభించారు. చింతలూరుకు చెందిన ఆర్‌ఎంపి వైద్యుడు జుత్తుక సత్యనారాయణమూర్తి సారధ్యంలో ఆయన కుమారులు డాక్టర్ సంతోష్‌మౌళి, డాక్టర్ చంద్రమౌళి నెలకొల్పిన డెంటల్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు.

నేడు డీవార్మింగ్ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్‌ను సోమవారం స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎల్.నాగార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు డి వార్మింగ్ మాత్రలను ఉచితంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో మంగళవారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భూపతిరాజు తులసికృష్ణ, డిటి జి.లలిత, ఇఒపిఆర్‌డి పిఆర్‌సి.రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని పోతుకూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రిని దీవెన ఫౌండేషన్ ఛైర్మన్ జి.శ్రీనివాస్‌సాగర్, సయ్యపు సత్తిబాబు రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి బి.శరత్ బాబు, కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

ప్రజాశక్తి - పి.గన్నవరం

మండలంలోని పోతవరంలో ఆర్ అండ్ బి రహదారిలో ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమం సోమవారం చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 602 of 2024 in ARBITRATION CASE No.380 of 2020
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ, సర్పవరం బ్రాంచ్ తరపున రికవరీ మేనేజర్ మరియు స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ దుర్గాప్రసాద్ పి.ఎస్.ఆర్. ...డి.హెచ్.ఆర్
మరియు
1. **మేడిశెట్టి భాస్కరరావు,** తండ్రి: లక్ష్మణరావు, వయస్సు 38 సంIIరంIIలు, వ్యాపారం, డోర్ నెం.2-11, పెనుమర్తి, తిమ్మాపురం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా-533005
2. **కుర్రా మల్లేశ్వరరావు,** తండ్రి: సత్యనారాయణ, వయస్సు 42 సంIIరంIIలు, వ్యాపారం, డోర్ నెం.2-72/బి, లంక వారి వీధి, తిమ్మాపురం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా-533005 ...జె.డి.ఆర్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 1వ జె.డి.ఆర్./ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 37 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 1వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. **19-08-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 నిIIలకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 94944 85234
కాకినాడ
ది.11-08-2025

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A. No.5 / 2022 in O.S.No.754/2021
Between:
Karri Venkata Madhusudan Reddy ...Petitioner
and
1) **Pepakayala Srinivasa Rao** (Plaitiff)
2) **Panthula Veera Venkata Rama Lakshmi Kameswari**, W/o. Suresh, 43 years, Hosuewife, R/o. D.No.3-89, Gadamvari Street, Chandrampalem Village, Samalkot Mandal, East Godavari District, A.P., Kakinada JCJ (Defendant) ... Respondents

Whereas the **2nd Respondent/ Defendant** is hereby requested to appear before the above referred Hon'ble Court at **10.15** a.m. on **28-08-2025** in I.A. 5/2022 in O.S. 754/2021 to contest the same. If fail to appear, you will be set exparte and the matter will be heard in your absence and proceed further.
Chinnam Saibaba Reddy
Advocate, D.No.3-16C-6, Shanti Nagar
Kakinada - 533 003, A.P.
Cell: 9440178894
Kakinada
Dt.10-08-2025

దస్తావేజులు పడిపోయినవి
నీలాపు వెంకటేశ్వరరావు గారు దివి.28-05-2011 సంIIతేదీలో డోనెం.20-501యర్రకొండ, ధవిళేశ్వరం కు చెందిన దానిని రిజిష్టర్డు దస్తావేజు **నెం.2232/2011లో** సింహాద్రి అనంతలక్ష్మి, సింహాద్రి శివరామ్ గార్ల వద్ద నుండి కొనుగోలు చేసినారు. సదరు నీలాపు వెంకటేశ్వరరావు సదరాస్తిని నాకు రిజిష్టర్డు **గిఫ్ట్ డిడ్‌నెం.4202 of 2025** లో స్వాధీనపర్చినారు. **దివి.07-08-2025సంIIము** తేదీన ఉదయం సుమారు **10.00గంIIలకు** నేను సదరు దస్తావేజులు కలర్ జిరాక్స్ తీయించు నిమిత్తం నా ఇంటి నుండి యర్రకొండ మీదుగా ధవిళేశ్వరం జిరాక్స్ షాపుకు వచ్చుచుండగా లింకు దస్తావేజు **2232/2011(SROకడియం)** మార్గమధ్యమంలో పడిపోయినది. ఎంతవెతికినా ఆ దస్తావేజు దొరకలేదు. ఎదరికైనా సదరు దస్తావేజు దొరికిన వెంటనే నాకు తెలియచేయండి.
బంగారు రవిచంద్ర
యర్రకొండ, డోనెం.20-501
ధవిళేశ్వరం, సెల్.8008446633

సెటిల్ మెంట్ దస్తావేజులు పోయినవి
డాIIబి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా , కొత్తపేట మండలం, కోత్తపేట గ్రామ కాపురస్తులు సలాది స్వామి నాయుడు గారి కుమార్డు ధన బ్రహ్మాజీ ఈ క్రింది ఉదహరించిన రిజిష్ట్రీ దస్తావేజులు తీసుకొని కొత్తపేట మా ఇంటినుండి బయలుదేరి జిరాక్స్‌లు తీసుకొనే నిమిత్తం ఆస్తికి సంభంధించిన **సెటిల్ మెంట్ దస్తావేజు ది.20-08-2007 సంII (నెం.1020/2007)** మరియు పూర్వపు **సెటిల్‌మెంటు దస్తావేజు ది.31-08-2007 (డా.నెం.1034/2007)** మోటారు సైకిల్ ముందు భాగములో గల కవరులోనేఉంచి స్టేట్ బ్యాంక్ లోనికి వెల్లినాను, నేను తిరిగి వచ్చిన తరువాత సదరు దస్తావేజు కనబడి ఉండలేదు. ఆ సంధర్భములో నేను వాకాబు చేయగ సదరు పైన ఉధహరించిన దస్తావేజు కనబడలేదు. కావున ఏవన్మందికి తెలియ జేయునది ఏమనగా, సదరు దస్తావేజులు గూర్చి తెలిసినయెడల నాకు తెలలియజేయవలసినదిగా కోరి ప్రార్ధిస్తున్నాను.
సలాది ధన బ్రహ్మాజి
సెల్.9177077666

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No.6 of 2025
Between:-
మోటిపల్లి సత్య కృష్ణ ప్రసాద్ ...పిటీషనర్
మరియు
సుందరనీడి నారాయణ మూర్తి @ బాబులు మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు
పై నంబరు కేసులో పిటీషనరు తనను ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చేయవలసినదిగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున ఇందు విషయమై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల వారు **ది.19-08-2025** తేది ఉదయం **10.30** నిIIలకు కోర్టువారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై తెలియ పరచవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా తేది 19-08-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
భూసారపు బ్రహ్మ ఏసుబాబు@ సుభాష్ & అసోసియేట్లు,
అమలాపురం
అమలాపురం
ది.11-08-2025
సెల్.9491707789

మహారాజశ్రీ ప్రిన్స్‌పల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రామచంద్రపురం
IA 618/2024 in O.S.376/2024
Between:-
అములోజు నాగేంద్ర ప్రకాష్ ...పిటిషనర్/వాది
మరియు
శ్రీ కస్తూరి రాజగోపాల కృష్ణమోహన్, S/o. వెంకటరాజు, వయసు 62సIIలు, రిటైర్డ్ SGT,టీచర్, R/o.D.No.12-8-38/1,చల్లవారి వీధి, రామచంద్రపురం, రామచంద్రపురం మండలం, డాIIబి.ఆర్.అంబేద్కర్ కోనసమ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
...రెస్పాండెంట్/ప్రతివాది
ప్రకటన
మీకు పై నెంబరు కేసులో వాది తరపున కోర్ట్ వారి ఆర్డర్ పై ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను, మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డరు వేశారు. మీరు **19-08-2025 తేదిన** కోర్టు వారి ఎదుట ఉదయం **10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని లేదా లాయరు ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సూరంపూడి గంగాధరం
ఆనాల గంగాభవాని
అడ్వకేట్స్, రామచంద్రపురం
సెల్.8974474956

మహారాజశ్రీ విజయనగరం ప్రధాన జిల్లా జడ్జివారి కోర్టులో
MVOP 399/2024
Between:
Barri Lakshmi and others ....Petitioners
And :
P.Naga Suribabu and others ......Respondents
Notice to
R2) Reddika Pattabhi, S/o Ramanna, D.No. 50-5-5/1, Sattemmathalli Gudi Street, Jagannaik Pur, Kakinada, AP State-535001
పై నెంబరు పిటిషనులో మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై కేసు మీకు నోటీసు నిమిత్తం తే 19-8-2025దీకి వాయిదా వున్నది. పై కేసులో మీకు అభ్యంతరములున్న ఎడల **తే 19-8-2025దీన ఉదయం 10-30 గంIIలకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో పై పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడును.
ఇట్లు
J.Bheemasena Rao
J.Vamsi Krishna Mohan
Advocate for Petitioners,
Vizianagaram,
Cell: 9441053628

ప్రకటన
మహారాజశ్రీ గౌరవ నీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రత్తిపాడు
O.S.No.243/2023
Between:-
దోనేపూడి గీత ...ప్లైంటిఫ్
మరియు
కొలిమి మేరి వీర రాజ్ కుమార్ అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్
ప్లైంటిఫ్ అయిన దోనేపూడి గీత W/o.రవి రెస్పోండెంట్స్ అయిన 1 కొలిమి మేరి వీర రాజకుమార్ S/o.సత్యనారాయణ 2. కొలిమి జ్యోతిW/o.మేరి వీర రాజ్‌కుమార్. లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడల జిల్లా అను వారి పై **O.S.కేసు నెం.243/2023** గా గౌరవ నియులైన **జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ప్రత్తిపాడులో** కేసు దాఖలు చేసి ఉన్నారు. పై నెంబరు కేసులో కోర్టు వారి నుండి రెస్పాండెంట్ కి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. రెస్పాండెంట్ హాజరు నిమిత్తం గౌరవనీయ కోర్టు వారు కేసు వాయిదా **13-08-2025వ** తేదిన వేసినారు. **ది.13-08-2025వ** తేదిన రెస్పాండెంట్ స్వయంగా కాని, ప్లీడరు గారు ద్వారా కానీ కోర్ట్‌కి హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసు కొనవలసిందిగా ఆ విదంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయంని యెడల రెస్పాండెంట్ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్ట్ వారి ఆర్డర్ పై ఈ ప్రకటన ద్వారా తెలియ ంచేయడమైనది.
(కోర్ట్ వారి ఆర్డర్ పై)
N.V.V.S.S.N.L.DEVI
Advocate
Yeleswaram, Cell.9989359545